# ప్రతీకారం!

రచన :
శ్రీ డి. వెంకటేశ్వరరావు.

శ్రమ తమ పనులు ముగించికొని వెళ్తున్నారు జనం. ఇక తమ పనికూడా అయిపోయిందన్నట్టుగా, దండయాత్రకు బయలు దేరుతున్నట్లుగా పక్షికోటి కిలకిలా రావములతో తమ గూళ్ళకు చేరుకుంటున్నాయి. ఇక అందరూ పోయిం తర్వాత నేనేం చేయాలన్నట్టుగా తన భుజ స్కంధములపై మోపిన భారాన్ని దించుకొంటున్నాడు భానుడు.

“చీకటి పడుతోంది ఎళ్దామా”? అన్న నారయ్య మాటలకు, అంతవరకు ప్రకృతి ఒడిలో సెద తీర్చుకొంటున్న సీతయ్య ఉలిక్కిపడి “నేను రాను నువ్వు పోరా నారిగా” అంటూ ఆలోచనామృతాన్ని ఆస్వాదించ సాగాడు.

ఒరేయ్ సీతయ్యా “సుందరయ్య మామ ఎలాగో నూరేళ్ళు నిండి ఎల్లిపోయినాడు. తిరిగి రాడుగా? సైగా మనిషి పుట్టేముందు మరణమనే జంజాన్ని మెడలో ఏసుకొని మరీ పుడతాడన్న ఇసయం మర్చిపోతున్నావు, మామపోయి పది రోజులుకూడా కావత్తుంది రోజూ ఇదేం వాలకంరా నీది, ఎప్పుడూ ఒకే ధ్యేస పనికిరాదురో సీతయ్యా. పిచ్చిపట్టుంది... పిచ్చి ఆ...” అంటున్న నారయ్య మాటలకు అంతవరకు ఆలోచనలో మునిగిన సీతయ్య ఉగ్రమూర్తికి బానిసయ్యాడు.

పూనకం వచ్చిన వాడిలా ఊగిపోతూ ‘ఒరేయ్ నారిగా పుట్టంగానే అవ్వను కోల్పోయిన నన్ను అవ్వా అయ్యా అన్నీ తనై నన్ను సాకిండు మా అయ్య. అటువంటి దేవుణ్ణి పొట్టన బెట్టుకొన్నవారిని నేను పెపంచానుండి ఎల్లె ముందు తుదముట్టించి గాని సివరికి హాయిగా తృప్తిగా సస్తానురా’ అంటూ నారయ్య చేయిని గట్టిగా నొక్కాడు ఇదే శపథం అన్నట్టుగా.

గ్రహణం పట్టినట్టుగా మబ్బులు సూర్యున్ని కప్పివేశాయి, అప్పుడప్పుడు గాలి తాకిడికి మేఘుడు చెల్లాచెదు రౌతున్నాడు.

మామూలుగా పొలంలో పనిచేసుకొంటున్న సీతయ్యకు ఎక్కడో ఏడుపులు, చిన్నగా అరవటం ఉరికినట్టుగా కావటం చూచి పనిని ప్రక్కకు నెట్టి అటుగా వెళ్ళాడు. సింగిని వశపరిచుకోడానికి, వేయి నాలుకలతో ఒకే సారి కాటు వేయడానికి సిద్ధంగాయున్న ప్రెశిడెంటు శేషయ్య కనబడేసరికి, సీతయ్యకు సర్వ ఆలోచనలు కొంతకాలం ఘనీభవించాయి, సకల చరాచర ప్రపంచము స్థంభించిపోయింది. ప్రకృతి జడ పధార్థంగా అనిపించసాగింది. మబ్బులు క్రమ్మి ఘనగ్గా కనిపిస్తున్న ఉదయ భానుడు నల్లగా మారిపోయినట్లుగా, సర్వం

---

మేనా? అన్నాడు నమ్మలేనట్లుగా అతని కళ్ళలోకి చూసింది.

ఇంకా మీకు నమ్మకము లేదా? అంటూ సుజాత కళ్ళలోకి చూస్తూ మృదువుగా చేతిలో చెయ్యివేసి ‘ప్రామిస్’ అన్నాడు.

చూడు సుజా నీ తీయని బంధం నవల మనకి పీడని బంధంగా మారింది, అంటూ దగ్గరగా తీసుకున్నాడు, అతని కౌగిలిలో గువ్వపిట్టలా కరిగిపోయింది సుజాత, వాళ్ళని చూసి చందమామ పక్కన నవ్వి, మబ్బుల చాటుకి వెళ్ళిపోయాడు.

బనియన్ల తయారింపులో
మాప్రత్యేక తయారింపులు
★గాయత్రి ఫైన్_సరైన కొలత
★విస్పా ఫైన్_సరైన కొలత
★T.N.H స్పెషల్_సరైన కొలత
★హాంక్ కాంగ్_(రీసైజు)
★నైలాన్ బనియన్లు(రీసైజు)
ది నంజప్పా హోజియరీస్ తిరుపూరు_2

అందకారం,సర్వం చలన రహితంగా గోచరించ సాగాయి ఆక్షణంలో.

కోపోద్రేకుడైన సీతయ్య పెద్దరికానికి తావు ఇవ్వలేదు, ఊగిపోతు ప్రెశిడెంటుపై కలియ బడ్డాడు, అనుకోకుండా కల్గిన ఈ వైపరీత్యా నికి ప్రెశిడెంటు శేషయ్య ప్రక్కనున్న బండా రాయితో సింగిమీదకు బలంగా విసిరాడు. దెబ్బతగిలిన సింగి పిచ్చిగా అరుచుకొంటూ ఎటో వెళ్ళిపోయింది, హూ...నీ అంతుచూస్తా నంటూ శేశయ్య సీతయ్యకు శాపం పెట్టి వెళ్ళి పోయాడు.

వారం తిరక్కుండానే సింగి శవం బావిలో తేలింది, ఊరివారి సానుభూతితో అంత్యక్రియలు జరిపించి ఇంటికి వస్తున్న సీతయ్యకు నల్లని ఆకారాలు తనముందున్నట్టు పసిగట్టాడు, వెంటనే చేతిలోని కర్రను గాలిలోకి త్రిప్పడం మొదలుపెట్టాడు, వెనుకబాటునుండి వచ్చిన దొంగ దెబ్బకు సీతయ్య ఆ...అంటూ క్రింద పడిపోయాడు.

15 రోజులు మంచం ఒడిలో ఒదిగిన సీతయ్య అవకాశవాది అయ్యాడు.

ఓ పదిరోజులు నిరాటంకంగా రాజ్యమేలిన 'ప్రశాంతత'కు అవరోధం కల్గింది.

అమావాశ్య చీకటిలో వడిశెల త్రిప్పు కుంటూ కొద్దిగా ఆలస్యంగా ఇంటికి తిరిగి వస్తున్న సీతయ్యకు ప్రెశిడెంటు గోదాముధ్గర లారీలు ఆగి ఉండడం చూచి మెల్లగా అక్కడికి వెళ్ళాడు, అక్కడి దృశ్యము వారి సంభాషణవింటున్న సీతయ్యను కొంచెం చైతన్య రహితుణ్ణి చేసినా వెంటనే తెలివిగా అమా వాశ్యలో కల్సిపోయాడు.

ప్రెశిడెంటు మాటలకు గంగిరెడ్డి కోపంతో 'శేశయ్య ఈ గంగిరెడ్డి గంగపాలే కాదు సముద్రపు ఘాటుతనాన్నికూడా చవిచూశాడు. లేకపోతే న్యాయంగా ప్రజల తరఫున గోదా ముకు వచ్చి సరుకులను అడిగిన సుందరయ్యను హత్యచేసిన సంగతి నాకు తెలియదనుకోకు, అనవసర ప్రసంగం మాని నేను చెప్పినట్టుగా ఈ లారీలలో నిలువున్న సరుకంతా ఎక్కిం చేయి, వచ్చిన దానిలో సగం-సగం తీసుకుం దాం ఇద్దరికీ క్షేమం, లేకుంటే తెల్లవారగానే ఊరి ప్రజలు పైబడతారు, తర్వాత విచారిస్తే చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏమవు తుందో అదే జరుగుద్ది' అంటూ గ్లాసు ఎత్తి తన దీర్ఘ ప్రసంగానికి అవరోధం కల్పించాడు గంగిరెడ్డి.

సీతయ్యలో వెయ్యి ఓల్టుల బల్బులు నిరా టంకంగా వెలుగుతున్నాయి, థర్మామీటరు కందని వేడిని భరిస్తున్న శరీరం కొద్ది క్షణాల్లోనే చమటలో నిండిపోయింది. చేతిలోని వడిశెల రూపు మారిపోయింది, కొన్ని ముక్కలు నేలపై పడ్డాయి, ఎవరికోసమైతే తను ఇంత వరకు ఎదురుచూచాడో ఆ వ్యక్తి తన ముందు నిలుచున్నాడు.

ఏమిటీ నేను ఇలా అయిపోతున్నాను. అంతం చూస్తానన్న తన ఆత్మను మభ్యపెడుతున్నట్లుగా అనిపించింది. శరీరంలో ఏదో తెలియని ఆవేదనా, ఆవేశము చోటు చేసుకున్నాయి. క్రింద పడిపోతానేమో అన్న భ్రమ కల్గింది సీతయ్యకు.

తను ఏకీభవిస్తున్నట్లుగా గ్లాసుల గల గల చప్పుడుతో ప్రెశిడెంటు, గంగిరెడ్డి, నిశాలో మునుగుతున్నారు. ఆయుదేవత కొద్దిగా విశ్రాంతికొరకు స్వైర విహారానికి వెళ్ళింది అవకాశంకొరకు ఎదురుచూస్తున్న మృచ్ఛ దేవత వాళ్ళ ఆత్మను దెబ్బతీయాలని అన్న మెదడు ఆజ్ఞను శిరసా వహించాడు. చీకటిలో చాటుగా చీకటి వ్యాపారం సాగిస్తున్న పెద్ద మనుషులముందు నిల్చున్నాడు. చేతిలో బల్లెముతో నిల్చున్న సీతయ్య, శేషయ్య కండ్లకు ఎమదూతగా కన్పించసాగాడు. లేవబోయిన గంగిరెడ్డివైపు చూశాడు, అతని చూపులో పగ ద్వేషం తెలియని ఆవేశం తొంగిచూసింది. ప్రక్కన ఏదో చేయబోయిన శేషగిరి శరీరం రక్తంతో తడిసిపోయింది. అది చూచిన గంగిరెడ్డి గంగిగోవులా మొఖంపెట్టి ఒక్క అరుపుతో తన ఆత్మను అనంత వాయువుకు దానంచేశాడు.

చేతులు అడ్డము పెట్టుకొని ఏడుస్తున్న సీతయ్య పోలీస్ విజిలకు తలఎత్తాడు. అంతలో అక్కడ ఇన్స్పెక్టర్ వీర్రాజు చిరునవ్వుతో ముఖంపెట్టి సీతయ్య భుజాన్ని తట్టి 'చూడు సీతయ్య నువ్వు సాధించిన పనికి మేము ఎంతో మెచ్చుకుంటాం. ఒక పెద్ద ముఠా తాలూకు కొన్ని చిహ్నాలు మాకు వీళ్ళవద్ద లభించాయి. ముందుముందు మాకు ఎంతో ఉపయోగపడగలవు. అందని పనిని చేసి హీరో అన్పించుకున్నావు'' అంటూ ఇంకా ఏమేమో మాట్లాడుతున్న ఇన్స్పెక్టరుని చూచి, తనెందుకీ పనిచేశాడో తనలో తాను నవ్వుకున్నాడు సీతయ్య నిండుకుండలా.

ఊరిపాలిటి దేవుడై నిల్చున్నవాడిని 'బేష్ సీతయ్య అన్న పనిని సాధించి నీ ప్రతిజ్ఞను పూర్తిచేసుకున్నావు. ఆత్మ నిజంగా ఇపుడు శాంతి పొందిందిరా' అంటున్న నారగాడి మాటలకు రెండు కన్నీటి బొట్లు కాదు కాదు ఆనంద బాష్పాలు రాల్చాడు సీతయ్య.




ኇኇኇ

పుణ్యంకొద్ది పురుషులు

నిర్మాత—దర్శకుడు శ్రీ గిరిబాబు. జె. జి. ఫిలింస్ పతాకంక్రింత కర్నాటక ప్రకృతి సౌందర్యాన్ని గుప్పించి శోభాయమానంగా రూపొందించిన "పుణ్యంకొద్ది పురుషుడు" చిత్ర నిర్మాణం పూర్తి అయి విడుదలకు సిద్ధమైంది. ఇక రీ-రికార్డింగ్ అలంకరణలు ముగించి, అతి త్వరలో ఆంధ్రకు ప్రయాణంకానున్న ఈ "పుణ్యంకొద్ది పురుషుడు" అఖిలాంధ్ర కళాప్రియులకు అపూర్వకానుక కాగలదు. జయంతి, రంగనాథ్, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, గోకిన రామారావు, విజయభాను, ఝాన్సీ, కె. విజయ మున్నగు తారలు రమ్యంగా నటించిన ఈ చిత్రానికి సంగీతం: రమేష్‌నాయుడు.